నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | సోమవారం 6 నవంబర్ 2023 www.ntnews.com

పేదల సంక్షేమాన్ని కోరే సర్కారును కాదని
సర్వనాశనం చేసే వారిని స్వాగతిస్తామా
చీకట్లను చిదిమిన కారుని కాదని
చిల్లర రాజకీయ పార్టీలకు అధికారమిస్తామా

రైతును రాజును చేసిన కేసీఆర్‌ను కాదని
రైతు గోస పట్టని రాక్షసులకు రాజ్యాధికారమిస్తామా
సంక్షేమాన్ని పంచే మా కారు.. సర్కారు ఉండాలి చల్లగా
పేదల గడపలో కన్నీళ్లు కనుమరుగయ్యేదాకా

-మహమ్మద్ ఇక్బాల్

91827 77222

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

కరువు సీమలో.. సిరుల దరువు

పాలమూరు జీవన చిత్రం

గతంలో పాలమూరు పాటలు.. గుండెను పిండేసేవి. కథలు.. మనసును ద్రవింపజేసేవి. ఎండిన పాలాలు, వలస బతుకులు ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు. ఇప్పుడు అదే కరువు సీమలో.. సిరుల దరువు మొదలైంది. తెలంగాణ రాకతో నాటి వెనుకబడిన జిల్లా ముందడుగు వేసింది.

నేడు పాలమూరు పచ్చందనాల ఖిల్లా. హరిత వర్ణపు సొబగులు, గలగలపారే నీళ్లు, రైతన్నల ముచ్చట్లు.

మహబూబ్‌నగర్ జిల్లా గురించి ఆనాడు కవులు చెప్పిన కఠోర వాస్తవాలకు, ఈనాటి దశ తిరిగిన పాలమూరులో క్షేత్ర స్థాయి నిజాలకు ఈ చిత్రాలే దర్పణాలు.

అలంపూర్ నుంచి అడ్డాకల్ వరకు గుక్కెడు నీళ్లకు అలమటించిన దుస్థితిని ఓ చిత్రం కండ్లకు కడితే... అదేచోట ఉప్పొంగిన భగీరథ నీళ్లను ఆప్యాయంగా ఆస్వాదిస్తున్న ఆడబిడ్డల సంతోషానికి మరో ఫొటో సాక్షిగా నిలుస్తుంది.

నాడు నీరు లేక కొడిగట్టిన వరిపాలాలు ఓ చిత్రంలో కలవరపెడితే.. మరో చిత్రం 'కలయో వైష్ణవ మాయో!' అన్నట్టుగా కను చూపుమేరలో పచ్చదనాన్ని చూపుతుంది.

యాభై ఏండ్లు పీడించిన కష్టాలను పదేండ్లలో తీర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. ఆనాటి పాలకుల మోసానికీ, ఈనాటి మన ముఖ్యమంత్రి పనితనానికీ పోలిక ఇది. కేసీఆర్ పాలనలో పాలమూరు తలరాత మారిన తీరు తెలంగాణ పురోగతికి కొలమానం. పదేండ్ల కిందటి వరకు పట్టిపీడించిన దరిద్రానికి, ఈ రోజు రెట్టించిన విజయానికి మేలి పోలిక ఈ చిత్ర మాలిక..

నాడు

నీళ్లంటే గండమే

ఉమ్మడి రాష్ట్రంలో కరువు ప్రాంతం పాలమూరు తాగునీటి కష్టాల గురించి ఎంత చెప్పినా తక్కువే. వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామంలో నీళ్ల కోసం బిందెలతో జనం బారులు తీరిన నాటి దుస్థితికి అద్దం ఈ చిత్రం.

కరువు ఎంత కర్కశమో ఈ ఫొటోను చూస్తే తెలుస్తుంది. తన ఆకలి తీర్చాల్సిన వరి పంట సాగు నీరు లేక ఎండిపోతే, గొర్రెలను మేతకు వదిలేశాడు ఆ రైతు. అతని పుట్టెడు కష్టానికి కన్నీటి సాక్ష్యంగా నిలిచే ఈ చిత్రం... వనపర్తి జిల్లా అల్వాల లోనిది.

ఎండిన కష్టం

మహబూబ్‌నగర్ సమీపంలో అప్పన్నపల్లి దగ్గర రైల్వేగేటు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ ప్రధాన రహదారిలో గేటు పడిందా.. భారీగా వాహనాలు నిలిచిపోయేవి. అత్యవసర వైద్య సేవలు అందక ఎందరో ప్రాణాలు కోల్పోయారు.

గేటు నిలబెట్టింది

ఒకప్పుడు పాలమూరుకు నీళ్లే కాదు రోడ్లు కూడా అంతంత మాత్రమే. మహబూబ్‌నగర్-జడ్చర్ల దారి మయూరి పార్కు సమీపంలో మలుపులతో ఇరుకుగా ఉండేది.

ఇరుకు తోవలో...

నేడు

తాగునీటి పండుగే

నాడు భుజాన బిందెలు మోసిన కనిమెట్ట గ్రామ మహిళలు మిషన్ భగీరథ పథకంతో ఇప్పుడు ఇంటిముందే నల్లానీళ్లు సంతోషంగా పట్టుకుంటున్నారు.



తెలంగాణ వచ్చాక పెండింగ్ ప్రాజెక్టులు పూర్తవడంతో నీళ్ల గోస తీరింది. నాడు ఎండిన పొలాలే నేడు పచ్చగా కళకళలాడుతున్నాయి. నేలకు హరిత వర్ణాన్ని అద్దినట్టు ఇక్కడ కనిపిస్తున్నదీ అల్వాల రైతుల పొలాలే.

పండిన స్వేదం

తెలంగాణ ఏర్పడ్డాక అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో విలీనమైంది. ఆ వెంటనే రైల్వేగేట్ దగ్గర నాలుగు వరుసల ఫ్లైఓవర్ నిర్మాణం మొదలైంది. ఆరు నెలల్లో పూర్తయ్యింది.

దారి పరిగెత్తింది

ఇప్పుడు మహబూబ్‌నగర్-జడ్చర్ల ప్రధాన రోడ్డు హైవేగా మారింది. రోడ్డు సమీపంలోని మయూరి పార్కు దేశంలోనే పెద్దదైన కేసీఆర్ ఎకో అర్బన్ పార్కుగా అవతరించింది. సందర్శకుల సందడి మొదలైంది.

హరిత దారిలో..